సంపుటి :02 సంచిక :208 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

మంగళవారం 13 , అక్టోబర్ 2025

# రూ.15లక్షలతో కటాక్షపూర్ కాజ్ వే

కలెక్టర్ స్నేహశబరీశ్

05



## బీసీ కోటా కోసం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం

- త్వరలోనే అప్పీల్‌కు వెళతాం..
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- మంత్రుల మధ్య భేదాభిప్రాయాలపై ప్రస్తావన
- అవి కుటుంబ సమస్యల్లాంటివని స్పష్టీకరణ
- వాటికవే సర్దుబాటవుతాయని దాటవేత

02





## డీసీసీ పీఠం కోసం పోటాపోటీ

04

## జూబ్లీహిల్స్ ఎన్నికల నగారా

### నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్

- నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ షురూ..
- ఈ నెల 21 వరకు స్వీకరణ
- 24వ తేదీ ఉప సంహరణకు గడువు
- వచ్చే నెల 11న పోలింగ్..
- 14న కౌంటింగ్, అదేరోజు ఫలితాలు

03

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు నగారా మోగింది. సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ నెల 21 వరకు షేక్ పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 24వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. వచ్చే నెల 11న ఎన్నికలు నిర్వహించనుండగా, 14న కౌంటింగ్, అదే రోజు ఫలితాలు విడుదలవుతాయి.

- హైదరాబాద్, అక్షర దర్బార్



- సహచర మంత్రి నాపై ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు..
- మంత్రి కొండా సురేఖపై మంత్రి పొంగులేటి పరోక్ష వ్యాఖ్యలు
- తమ మధ్య విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు
- ములుగు జిల్లాలో మంత్రి సీతక్కతో కలిసి పర్యటన
- సురేఖ గైర్హాజరు.. మంత్రుల మధ్య కోల్డ్‌వార్ కు ఇది సంకేతమా?

02

## నాపై ఫిర్యాదు చేసేంత ఏముంది?

### రూ.70 కోట్ల టెండర్‌కు తాపత్రయపడే అవసరం లేదు..

వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి పెత్తనం, జోక్యం మితి మీరుతోందని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుల్లో ముఖ్యంగా మేడారం టెండర్లలో జోక్యం గురించి ప్రస్తావించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్కతో కలిసి పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపడేశారు. తనకు మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న కోల్డ్‌వార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.70 కోట్ల కాంట్రాక్టు, తనపై ఫిర్యాదు అంశాలపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

- ములుగు, అక్షర దర్బార్

## కలెక్టరేట్‌లో అత్యాచారానికి యత్నం

- హనుమకొండలో వెలుగు చూసిన ఘటన
- నిందితుడిపై ఫిర్యాదు చేసిన బాధితురాలు

02



## జాతీయ స్థాయి టాలెంటోత్సవ్ లో

# ఆదర్శ విద్యార్థిని సాత్విక



అక్షర దర్బార్, కాటారం: హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్లో జరిగిన జాన్సన్ పబ్లికేషన్స్ టాలెంటోత్సవ్–2025లో కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని కే. సాత్విక ప్రతిభ చాటింది. పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచి, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు, మెడల్, సన్మానం అందుకుంది. దేశవ్యాప్తంగా 2,500 మంది విద్యార్థుల మధ్య పోటీలో 8వ తరగతి విద్యార్థిని సాత్విక విజయం సాధించింది. సాత్వికను రామ్ కమల్, అకెళ్ల రాఘవేంద్ర, డా. రాధాలు అభినందించారు. ఆమెను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు బీఏ. రావు, అక్బర్, లావణ్య, తల్లిదండ్రులు కోమల, కుమారస్వామిలను చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత సన్మానించారు. కార్యక్రమంలో జాన్సన్ పబ్లికేషన్స్ ఎండీ చంద్రశేఖర్, అనంత లక్ష్మీ, సాయిశాంత్ తదితరులు పాల్గొన్నారు.


www.aksharadarbar.com అక్షర దర్బార్ Voice of the people

# నాపై ఫిర్యాదు చేసేంత ఏముంది?

- రూ.70 కోట్ల టెండర్‌కు తాపత్రయపడే అవసరం లేదు..
- సహచర మంత్రి నాపై ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు..
- మంత్రి కొండా సురేఖపై మంత్రి పొంగులేటి పరోక్ష వ్యాఖ్యలు
- తమ మధ్య విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు
- ములుగు జిల్లాలో మంత్రి సీతక్కతో కలిసి పర్యటన
- సురేఖ గైర్హాజరు.. మంత్రుల మధ్య కోల్డ్‌వార్ కు ఇది సంకేతమా?



అక్షర దర్బార్,ములుగు: వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి పెత్తనం, జోక్యం మితి మీరుతోందని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుల్లో ముఖ్యంగా మేడారం టెండర్లలో జోక్యం గురించి ప్రస్తావించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్కతో కలిసి పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపడేశారు. తనకు మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న కోల్డ్‌వార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.70 కోట్ల కాంట్రాక్టు, తనపై ఫిర్యాదు అంశాలపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

### ఫిర్యాదు నమ్మబుద్ధి కావడం లేదు

తనపై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులు నమ్మబుద్ధి కావడం లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.' నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయ పడే అంత అవసరం నాకు లేదు అని ఘాటుగా బదులిచ్చారు. అంతేకాకుండా, నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది? `అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన సహచర మంత్రి కొండా సురేఖపై పరోక్షంగానే ఆరోపణలను తిప్పికొట్టారు. సమావేశంలో చివర్లో మంత్రి విభేదాలకు తెరదించుతూ..సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క–సారక్కలాగ పనిచేస్తున్నారు అంటూ మంత్రుల సఖ్యతను కోరుకునే విధంగా మాట్లాడారు.

### మంత్రి సురేఖ గైర్హాజరు..

వచ్చే ఏడాది మేడారం మహా జాతర కోసం రూ.212 కోట్లతో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మేడారం అభివృద్ధి పనుల సమీక్ష సమావేశం మేడారంలో జరిగింది. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. అయితే, మేడారం పనులకు సంబంధం ఉన్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడం ఇద్దరు మంత్రుల మధ్య దూరాన్ని స్పష్టం చేసింది. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. మేడారం అభివృద్ధి పనుల్లో తమ నిబద్ధతను తెలియజేశారు. రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించాం. ఎంత ఖర్చయినా సరే మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తాం అని ప్రకటించారు.

### మంత్రుల మధ్య భగ్గుమంటున్న విభేదాలు

తెలంగాణ మంత్రుల మధ్య నానాటికీ విభేదాలు భగ్గుమంటున్నాయి. ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య ఓ విషయంలో వివాదం చెలరేగింది. తర్వాత మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మధ్య ఇదే తరహా వివాదం వచ్చింది. ఇది జరుగుతుండగానే మేడారం ప్రగతి పనుల టెండర్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మరో మంత్రి కొండా సురేఖ కుటుంబానికి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. మేడారం పనులను తన కంపెనీకి కట్టబెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నాలు ప్రారంభించారని కొండా సురేఖ స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

ఇదిలా ఉండగా, మరో మంత్రిపై నేరుగా హైకమాండ్‌కు ఫిర్యాదు చేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం పనులను వివాదం చేయడం సరికాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారని, ఈ విషయంపై ఆయన హైకమాండ్‌కు నివేదిక పంపినట్లు సమాచారం. ఏదేమైనా పాలకపక్షంలోనే మంత్రుల మధ్య కొనసాగుతున్న ఈ అంతర్గత విభే దాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి.

# భూ పరిహారం డిపాజిట్ చేయాలి



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి ప్రాజెక్టు కోసం సేకరించిన భూములపై సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన అధికారులతో సమావేశం జరిగింది.పరకాల డివిజన్‌లోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు భూ పరిహారంగా రూ.7.52 కోట్లు, స్ట్రక్చర్లకు రూ.6.50 కోట్లు చెల్లించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. వెంటనే జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఇందులో 110 కేసులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. భూ పరిహారం తీసుకున్న తరువాత కూడా కొందరు రైతులు భూమిలో పంటలు వేస్తున్నారని, ఆ భూములు అప్పగించాలని ఎన్‌హెచ్ పీడీ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగిపై లైంగికదాడికి యత్నం

- హనుమకొండలో వెలుగు చూసిన ఘటన
- నిందితుడిపై ఫిర్యాదు చేసిన బాధితురాలు

అక్షర దర్బార్, హన్మకొండ : హనుమకొండ కలెక్టరేట్‌లో ఓ వ్యక్తి మహిళ ఉద్యోగినిపై లైంగికదాడికి యత్నించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తెలిసిన వివరాల ప్రకారం.. ఇర్ఫాన్ సోహైల్ అనే వ్యక్తి హనుమకొండ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. కొన్నేళ్లుగా అతడు కలెక్టరేట్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని లైంగికంగా వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా ఓ మహిళపై అత్యాచారానికి యత్నించాడు. అతడి నుంచి తప్పించుకున్న బాధితురాలు సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇర్ఫాన్ సోహైల్‌పై పోలీసులు లైంగిక వేధింపుల కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. కలెక్టరేట్‌లోనే ఇంతటి అఘాయిత్యానికి ఒడిగట్టడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సోహైల్‌కు ఉన్నత స్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# బీసీ కోటా కోసం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం

- త్వరలోనే అప్పీల్‌కు వెళతాం..
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- మంత్రుల మధ్య భేదాభిప్రాయాలపై ప్రస్తావన
- అవి కుటుంబ సమస్యల్లాంటివని స్పష్టీకరణ
- వాటికవే సర్దుబాటవుతాయని దాటవేత



న్యూఢిల్లీ, అక్షర దర్బార్: స్థా నిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు కావడంతో.. ఈ అంశంపై వీలైనంత త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. తెలంగాణలో తాజా పరిణామాలను ఖర్గేకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్‌ల పెంపునకు సంబంధించి హైకోర్టులో జరిగిన వ్యవహారాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలనుకుంటున్న విషయాన్ని కూడా ఖర్గేకు తెలిపినట్లు వెల్లడించారు. వీలైనంత త్వరలో బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో పిటిషన్ ఫైల్ చేస్తామన్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఇతర ముఖ్య నేతల జూమ్ సమావేశం జరిగిందని పీసీసీ చీఫ్ తెలిపారు. ప్రభుత్వం వేసే పిటిషన్‌కు కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కూడా ఇన్ప్లీడ్ అవుతారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, అదో చిన్న కమ్యూనికేషన్ సమస్య అని, తమదంతా ఒక కుటుంబమని, కూర్చుని పరిష్కరించుకుంటామని చెప్పారు.

# సమస్యలను పరిష్కరించండి



అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమం నిర్వహించి, 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను వినడంతో పాటు, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. డైరెక్ట్‌గా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, ప్రజలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను ఉపయోగించుకోవాలని, చట్టబద్ధ పరిష్కారం ద్వారా న్యాయం పొందవచ్చని చెప్పారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా దివాస్ ద్వారా ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది



అక్షర దర్బార్, భూపాలపల్లి : క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్–2025 ను కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, సీసీఎఫ్ డా. ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్, ఎస్పీ వాలీబాల్ ఆడి క్రీడాస్ఫూర్తి ప్రదర్శించారు. జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు ప్రదర్శించనున్నారు. ప్రారంభ మ్యాచ్‌లో ములుగు–ఆసిఫాబాద్ జట్లు తలపడ్డాయి.



# జూబ్లీహిల్స్ ఎన్నికల నగారా

- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్
- నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ షురూ.. ఈ నెల 21 వరకు స్వీకరణ
- 24వ తేదీ ఉప సంహరణకు గడువు
- వచ్చే నెల 11న పోలింగ్.. 14న కౌంటింగ్, అదేరోజు ఫలితాలు



హైదరాబాద్, అక్షర దర్బార్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు నగారా మోగింది. సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ నెల 21 వరకు షేక్ పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 24వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. వచ్చే నెల 11న ఎన్నికలు నిర్వహించనుండగా, 14న కౌంటింగ్, అదే రోజు ఫలితాలు విడుదలవుతాయి.

**ఈ ఫారాలు నింపాలి..**

అభ్యర్థులు నామినేషన్ ఫారం– 2బీతో పాటు ఎన్నికల అఫిడవిట్ ఫారం– 26ను అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు నేరుగా గానీ, లేక వారి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన వారిలో ఎవరైనా ఒకరు నామినేషన్ దాఖలు చేయవచ్చు. ఆన్‌లైన్ లో నామినేషన్ దాఖలుకు https://encore.eci.gov.in ను తెరిచి, వివరాలు నమోదు చేయాలి. క్యూఆర్ కోడ్‌తో ఉన్న ప్రింటెడ్ హార్డ్ కాపీని సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేయాలి.

**నామినేషన్ దాఖలుకు అర్హతలు..**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 173(బీ) ప్రకారం ఎమ్మెల్యే అభ్యర్థులకు 25 ఏళ్లు నిండాలి. రాష్ట్రంలో ఏదైనా నియోజకవర్గంలో ఓటరుగా ఓటు హక్కు ఉండాలి. రాష్ట్రంలోని వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు తనకు ఓటు హక్కు ఉన్నట్లు సర్టిఫికెట్ సమర్పించాలి. ఒకవేళ అది రిజర్వ్‌డ్ నియోజకవర్గం అయితే అభ్యర్థి సంబంధిత సామాజికవర్గానికి చెందిన వారని కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. జనరల్ కేటగిరీ నియోజకవర్గాల్లోనూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు పోటీ చేయొచ్చు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్– 4, 5 ప్రకారం అలా పోటీ చేయడానికి అర్హులవుతారు.

**మార్గదర్శకాలు..**

సెలవు రోజులు మినహా మిగతా రోజుల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్లు ఆఫ్ లైన్ తో పాటు ఆన్‌లైన్ విధానంలోనూ దాఖలు చేయడానికి అభ్యర్థులకు అవకాశం కల్పించారు. కార్యాలయంలో నేరుగా లేదా.. డిజిటల్ విధానంలో దాఖలు చేసే అవకాశం కల్పించారు. 25 ఏళ్లు నిండిన పౌరులు ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేయవచ్చు. రాష్ట్ర పార్టీ, జాతీయ పార్టీగా గుర్తింపు పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన ఒక పౌరుడు ప్రతిపాదన చేస్తే సరిపోతుంది. స్వతంత్రులు, ఇతర అభ్యర్థులు అయితే పది మంది వారిని ప్రతిపాదించాలని ఈసీ పేర్కొంది.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన**

కాంగ్రెస్ పార్టీ ఇదివరకే అభ్యర్థిని ప్రకటించింది. గతంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవం ఉన్న నవీన్ యాదవ్‌కు అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. ఉప ఎన్నికల్లో తమదే విజయమని కాంగ్రెస్ ధీమాగా ఉంది. బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం మాత్రం ఇప్పటివరకు తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. రేసులో కీర్తిరెడ్డి, మాధవీల పేర్లు వినిపిస్తున్నాయి.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

అక్షర దర్బార్, భూపాలపల్లి: సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 41 దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖలకు తక్షణ పరిష్కారానికి పంపించారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించి, అధికారులు ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించాలి అని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# మొగుళ్ళపల్లి పీఎస్ లో డీఎస్పీ తనిఖీ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు సోమవారం తనిఖీ చేశారు. చిట్యాల సీఐ డి. మల్లేష్, ఎస్సై బోరగల అశోక్ ఆయనను స్వాగతించి పుష్పగుచ్ఛం అందించారు. తనిఖీ సందర్భంగా స్టేషన్ సిబ్బంది డ్యూటీలు, సమస్యలు, డ్యూటీ రోస్టర్, విలేజ్ హిస్టరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, రిసెప్షన్ రిజిస్టర్, జనరల్ డైరీ తదితర రికార్డులను పరిశీలించారు. అలాగే మండలంలోని రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు గురించి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, 100 డయల్ విషయాల్లో అలస్యం కాకుండా, గ్రామాలలో నిత్యం పెట్రోలింగ్ చేయాలని ఆయన సూచించారు.

# ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనలు రద్దు కావాలి

అక్షర దర్బార్, చిట్యాల: ఎన్నికల్లో పోటీ చేయడానికి ముగ్గురు పిల్లల తల్లిదండ్రులకు అడ్డుగా ఉన్న నిబంధనలను వెంటనే రద్దు చేయాలని రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలో నాయకులు దొడ్డి కిష్టయ్య, సిరిపురం కుమారస్వామి, అజ్మీర నందు నాయక్, ఖర్భు శ్రీనివాస్, గడ్డం కొమరయ్య మాట్లాడుతూ, 1995లో ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో తీసుకొచ్చిన జీవో కారణంగా వీరి రాజకీయ హక్కులు పరిమితం అయ్యాయని చెప్పారు. తెలంగాణలో కూడా ఈ జీవోను వెంటనే రద్దు చేసేలా ఈనెల 16న ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు చొరవ చూపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సందగల్ల సంపత్, కమ్మ కొమురయ్య, బండి స్వామి, కొర్రి రాజు, కరువు ప్రతాపరెడ్డి, మటిక రవీందర్, దబ్బెట రవి, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.



# తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

“ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న”

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995–96 బ్యాచ్‌కు చెందిన శ్రీరాజోజు రామచంద్రాచారి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు రూ.40 సేకరించి శ్రీరాజోజు కుటుంబానికి అందజేసి ఆపదలో ఉన్నప్పుడు మద్దతుగా నిలిచారు. మిత్రులందరికీ రామచంద్రచారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అన్న మహేంద్ర, బుస్స శ్రీనివాస్, ఏదుల మనోహర్, డి సంజీవ రావు, పైండ్ల శంకర్, ఐలి సురేందర్, కోకిల భిక్షపతి, కోకిల చంద్రమౌళి, బత్తుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను స్కూల్ కి రావొద్దన్న యాజమాన్యం

## రోడ్డెక్కిన ధర్నా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు

అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థుల చదువుల కోసం పిల్లల తల్లిదండ్రులు రోడ్డెక్కిన ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి శివారులో చోటు చేసుకుంది. బెస్ట్ అవేలబుల్ స్కీం (బీ. ఏ.ఎస్ ) ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు గత రెండేళ్లుగా చెల్లించట్లేదని తెలుస్తోంది. బిట్స్ కాలేజీ ఎదురుగా గల శివానీ పబ్లిక్ స్కూల్ లో నర్సంపేట పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 200 మంది పిల్లలు బీ. ఏ.ఎస్ కింద చదువుతున్నారు. రెండేళ్లుగా బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యం ఆర్థికంగా ఇబ్బందులు పాలవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో దసరా సెలవుల తరువాత శివానీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను తరగతులకు రానివ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆందోళనకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాల, ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన తెలుపుతూ స్కూల్ ఎదురుగా గల నర్సంపేట వరంగల్ వెళ్ళే ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సత్వరమే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు.





# 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..

## బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి బస్టాండ్ వద్ద బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బుట్టంగారి మాధవరెడ్డి హైకోర్టు కేసు ప్రతులను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు. వారు కేంద్ర ప్రభుత్వాన్ని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని వెంటనే ఆమోదించమని డిమాండ్ చేశారు. సమితి నాయకులు కేంద్రం తెలంగాణం అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని, మోడీ ప్రభుత్వం బీసీల ప్రయోజనాలపై వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వారి పిలుపు: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలను ఐక్యంగా చేర్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, పండుగ తరుణ్, బొడిగె చంద్రకాంత్, ఎలబోయిన హిమవంత్, అల్లె రాంచరణ్, సంగెం సిద్ధూ, గడ్డం రితీష్, జక్కుల భార్గవ్, బన్నీ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్ట మధు పరామర్శ

అక్షర దర్బార్, కాటారం :కాటారం మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. కాటారం మండలం వీరాపూర్, ఒడిపిలవంచ గ్రామాలకు చెందిన వెంకగంటి బుచ్చిరెడ్డి,ఇసునం లక్ష్మిలు పలు కారణాలతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న పుట్ట మధు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట కాటారం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మండలాధ్యక్షుడు జోడు శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, నాయకులు వూర వెంకటేశ్వర్ రావు, పంతకాని సడవలి, జక్కు శ్రావణ్, మానేం రాజబాపు, గుండ్లపల్లి అశోక్, నరివెద్ది శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# చిత్రకళా ఉపాధ్యాయునికి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

అక్షర దర్బార్, కాటారం :కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలల గురుకుల కళాశాల చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ కు క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది.79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 0.4 మిల్లీమీటర్ల ఎత్తు 0.2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న ప్రపంచంలోని అతి చిన్న జాతీయ




పతాకాన్ని సుమారు గంటపాటు శ్రమించి తయారు చేసినందుకుగాను ముంబైలో ప్రధాన కార్యాలయం గల క్రెడిట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు అందించారు .

# స.హ. చట్టం 20వ వార్షికోత్సవం

అక్షర దర్బార్, హనుమకొండ: సమాచార హక్కు చట్టం ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి కావడాన్ని పురస్కరించి హనుమకొండలో వారోత్సవాలు నిర్వహించబడ్డాయి.సభలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చిలువేరు కరుణాకర్ అధ్యక్షతన స్టేట్ ఆర్గనైజర్ చెట్టబోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ పాల్గొని ప్రసంగించారు. "మా ఊరు, మా లెక్కలు" నినాదం పారదర్శకత అవ




సరాన్ని ప్రపంచానికి చాటింది. ఈ చట్టం పౌరుల పోరాట ఫలం అని, ప్రభుత్వం ఇచ్చిన దయ కాదు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశిరెడ్డిపల్లిలో పెన్షన్ గందరగోళం

అక్షర దర్బార్, టేకుమట్ల: ఆశిరెడ్డిపల్లి గ్రామంలో పెన్షన్ మంజూరులో అవకతవకలు తీవ్ర చర్చలకు దారితీశాయి. వయస్సు ప్రమాణం పూర్తి చేసిన నిజమైన అర్హులు నెలల తరబడి తిరుగుతున్నా, 57 ఏళ్ల లోపు వ్యక్తులు పెన్షన్ పొందుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ప్రజల నోట ఒక్క ప్రశ్న "పెన్షన్ ఇవ్వడానికి వయస్సు చూస్తున్నారా? లేక మనిషిని చూస్తున్నారా?" అధికార పట్టు ఉన్నవారికి మాత్రమే లబ్ధి చేకూరుతుండగా, అర్హులైన పేదలు నిరాశతో తిరుగుతున్నారు. పలుమార్లు అధికారులను వేడుకున్నప్పటికీ స్పందన లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# డీసీసీ పీఠం కోసం పోటాపోటీ..!



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: రాష్ట్రవ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను వేగవంతం చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం, భూపాలపల్లి డీసీసీ పీఠం కోసం అభ్యర్థుల అభిప్రాయ సేకరణను ప్రారంభించింది. ఏఐసీసీ నియమించిన ప్రతినిధులు జిల్లాకు వచ్చి ఎంఎల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు స్థానిక నేతలతో చర్చలు జరుపుతున్నారు. అభ్యర్థుల రాజకీయ అనుభవం, పార్టీ సేవలు, సామాజిక వర్గ సమీకరణలను పరిగణనలోకి తీసుకుని తుది ఎంపిక జరగనుంది. 2023 శాసనసభ ఎన్నికల తర్వాత నుంచి డీసీసీ లకు కొత్త అధ్యక్షులను నియమించాలనే ప్రతిపాదన కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పలు యువ నాయకులు ఈ కీలక స్థానానికి తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ప్రస్తుతం భూపాలపల్లి డీసీసీ అధ్యక్షుడిగా అయిత ప్రకాష్ రెడ్డి కొనసాగుతున్నారు. కొత్త నియామకంపై ఉత్కంఠ నెలకొంది. ఈ స్థానానికి పోటీ పడుతున్నవారిలో గాజర్ల అశోక్ (మాజీ మావోయిస్ట్, రాష్ట్ర అధికార ప్రతినిధి, వెలిశాల గ్రామం, టేకుమట్ల మండలం), పోలినేని లింగారావు (మొగుళ్లపల్లి), కేతరాజు సాంబమూర్తి (జిల్లా కాంగ్రెస్ నాయకుడు), మధు వంశీ (చిట్యాల), అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, ఇస్లావత్ దేవన్, చల్లూరి మధు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం కోసం పోటీ పడుతున్నారు

# సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## –వరికెల కిషన్ రావు

అక్షర దర్బార్, పరకాల: పరకాలలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్‌లో వినతిపత్రం సమర్పించారు. అయన వివరాల ప్రకారం, పత్తి రైతులు కష్టపడి పంటను పండించినప్పటికీ, కేంద్రాలు లేకపోవడం వల్ల మద్దతు ధరకు సరిపడా అమ్మకాలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మద్దతు ధర రూ.8,110 కాగా, రైతులు దళారులకు రూ.4,000–రూ.5,500 కే విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి షరతుల లేకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు లంక దాసరి అశోక్, రైతు నాయకులు సురావు బాపూరావు, సురావు కిషన్ రావు, కోడం రవీందర్, రఘుపతి పాల్గొన్నారు.



# అంకితభావంతో బలోపేతం చేసే వారికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట: కాంగ్రెస్ లో అంకితభావంతో పనిచేసే నాయకులకు హన్మకొండ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి సూచించారు. హన్మకొండలోని కాంగ్రెస్ భవన్‌లో జరిగిన జిల్లా అధ్యక్ష ఎంపిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్ మండలాల వారీగా నాయకుల అభిప్రాయాలు సేకరించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, పారదర్శకంగా బలోపేతానికి కృషి చేసిన, పార్టీని ఏకతాటిపైకి తెచ్చి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే నాయకత్వం ఉన్నవారికి



అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని బుచ్చిరెడ్డి కోరారు. సమావేశంలో బాసాని చంద్రప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారేపల్లి రవీందర్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, డీటి రెడ్డి, సాధు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది బైక్ ను ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

అక్షర దర్బార్, కాటారం :అడవి పంది ఢీ బైక్ ను ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మహాదేవపూర్ మండలం సూరారం లో చోటు చేసుకుంది. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాటారం మండలం నస్తూర్ పల్లి గ్రామానికి చెందిన పుల్యాల మల్లయ్య (40) అనే వ్యక్తి ఈనెల 10 వ తేదిన బైక్ పై అంబట్ పల్లి



గ్రామానికి వెళ్ళాడు. అదే రోజు రాత్రి తిరిగి వస్తుండగా సూరారం సబ్ స్టేషన్ వద్ద అడవి పంది ఢీ కొట్టడం తో అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన మల్లయ్యను ఆసుపత్రికి తరలించగా 12న చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడి భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అనాథాశ్రమానికి వైద్యుడి ఔదార్యం

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట వైద్యుడు డా. వి.ఎం. జయడు తన తల్లిదండ్రులు వడ్డేపల్లి రాజలక్ష్మి–నరసింహారావుల జ్ఞాపకార్థం నర్సంపేట సంజీవిని అనాథాశ్రమానికి రూ. 25వేలు విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటారు. డాక్టర్ జయడు మాట్లాడుతూ, అనాథ పిల్లలకు ఆసరాగా నిలవడం,



వారికి అండగా ఉండటం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల పేరుతో అనాథాశ్రమానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నర్సంపేట వైద్యులు, ప్రముఖులు, స్నేహితులు తదితరులు డాక్టర్ జయడును అభినందించారు.



# మృతుల కుటుంబానికి నేతల పరామర్శ

అక్షర దర్బార్, నల్లబెల్లి : మూడు చెక్కల పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు బొమ్మిడి శివరెడ్డి నానమ్మ బొమ్మిడి తులసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, దశ దిన కర్మ సందర్భంగా పార్టీ నాయకులు, స్థానికులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బానోతు సారంగపాణి (మండల పార్టీ అధ్యక్షుడు), మాజీ ఎంపీటీసీ సపావత్ దేవ్ నాయక్, మాజీ సర్పంచ్ కరివేదుల వెంకట్ రెడ్డి, తంగెళ్ళ నిర్మల, చిట్యాల సీతారాం రెడ్డి, ముదిరెడ్డి సతీష్ రెడ్డి, బొమ్మిడి రాజు, బొమ్మిడి వెంకన్న, పెన్ రెడ్డి తిరుమల్ రెడ్డి, వెన్నం అశోక్ రెడ్డి, బానోతు సాయిలు, బొమ్మిడి కొమురరెడ్డి, ముదిరెడ్డి వెంకన్న తదితరులు ఉన్నారు.



# సాయికుమార్ మరణం తీరనిలోటు



అక్షర దర్బార్, దుగ్గొండి : మండల కేంద్రం మాజీ ఎంపిటీసీ జిల్లెల్ల సాయి కుమార్ (దేశాయిపల్లె) గుండెపోటుతో మరణించడంతో యువత, స్థానికులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. సాయికుమార్ జ్ఞాపకార్థం కుమారుడు జిల్లెల ఉమేష్ రక్తదాన శిబిరం నిర్వహించి సుమారు 30 మంది యువకులు రక్తదానం చేశారు. అలాగే సాయికుమార్ సంస్మరణ యాదిసభలో మాజీ మావోయిస్టు నేతలు, వివిధ పార్టీ నేతలు, నాయకులు పాల్గొని పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందికొండ మోహన్, జిల్లెల్ల శ్రీనివాస్, బూస రమేష్, మద్దూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.15 లక్షలతో కటాక్షపూర్ కాజ్ వే

**కాజ్ వే నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష**



అక్షర దర్బార్, ఆత్మకూరు: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద కాజ్ వే నిర్మాణాన్ని రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మల్లంపల్లి వైపు నుంచి వచ్చే వరద నీరు కటాక్షపూర్ చెరువులో చేరి రహదారి పైకి ప్రవహించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. కాజ్ వే నిర్మాణానికి నీటి ప్రవాహాన్ని మళ్లించే చర్యలు తీసుకోవాలని, పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జాతీయ రహదారుల శాఖ డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్, సాగునీటి పారుదల శాఖ డిఈ సునీత, ఏఈ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

అక్షర దర్బార్, టేకుమట్ల; మండలంలోని రామకృష్ణాపూర్(టి)గ్రామానికి చెందిన బందెల రాజేందర్, వెంకటేష్ తల్లి సమ్మక్క ఇటీవల మృతి చెందగా, సోమవారం శ్రీ ఆంజనేయ ట్రాలీ యూనియన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు కొప్పుల రమేష్ , కొలుగూరి అనిల్, బోండ్ల మహేష్, నర్సయ్య, బొల్లు మైపాల్ రెడ్డి, సంపంగి సంపత్, పాకాల సురేష్, మండల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తీవ్ర నష్టం

అక్షర దర్బార్, పరకాల/నడికూడ/నల్లబెల్లి: రాష్ట్రంలో అకస్మాత్తుగా కురిసిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పత్తి, మిర్చి, పసుపు పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. పత్తి ఏరే దశలో ఉండగా, వర్షంతో పత్తికాయలు మురికిపోయి రైతుల ఆవేదన పెరిగింది. మిర్చి పంట వైరస్ ప్రభావం నుంచి కోలుకుంటున్న సమయంలో వర్షాలు రైతుల ఆశలను మట్టునికి మేళవించాయి. పరకాల, నడికూడ, నల్లబెల్లి మండలాల్లో ఎక్కువగా పత్తి, మిర్చి, పసుపు, మొక్కజొన్న పంటలపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఎరువులు, పెట్టుబడులు కష్టపడి వేసిన రైతులు వరుస వర్షాల వల్ల తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి, సకాలంలో పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# ఎస్పీని కలిసిన గిరిజన నేతలు

అక్షర దర్బార్, భూపాలపల్లి : లంబాడీ హక్కుల పోరాట సమితి (LHPS), లంబాడీ ఐక్య వేదిక నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేను సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ, కోయ, గోండు జాతుల మధ్య జరుగుతున్న వివాదంలో, రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను కోర్టులు, లా అండ్ ఆర్డర్ ద్వారా పరిష్కరించాలని, వ్యక్తిగత తగదాలకు అడ్డుపడకూడదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాకేష్, నాయక్ అజ్మీర చంద్రు నాయక్, హరి భూషణ్ నాయక్,అజ్మీర క్రాంతి నాయక్,సభావత్ నాగరాజునాయక్ ,వాంకుడోత్ విక్రమ్ నాయక్ పాల్గొన్నారు








# ఘనంగా మాజీ స్పీకర్ సిరికొండ బర్త్ డే వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన బీఆర్ఎస్ శ్రేణులు
- రోగులకు పండ్లు పంపిణీ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి/ చిట్యాల/టేకుమట్ల/శాయంపేట : మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లిలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చదువు అన్నారెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యేగా, తెలంగాణ స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దానవేన రాములు దార్ల ఆనంద్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిమల్ల రమేష్ దేవునూరి కుమార్ మహేందర్ బిక్షపతి రామస్వామి సాంబయ్య సురేష్ వెంకటేష్ జగన్ శనిగరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

మండల కేంద్రంలో సిరికొండ మధుసూదన చారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వంద పడకల ఆసుపత్రి, బీటీ రోడ్లు, బస్సు షెల్టర్లు, పార్కులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజల కోసం సేవలందించారని కొనియాడారు.

**టేకుమట్లలో..**

అక్షర దర్బార్, టేకుమట్ల/శాయంపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ తొలి శాసనసభ్యుడు, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు నిర్వహించారు.మధుసూదనాచారి స్పీకర్‌గా ఉన్న సమయంలో భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేసి నేటికి 12 ఏళ్ళు పూర్తయినట్లు గుర్తు చేసుకున్నారు. ఇది గ్రామ ప్రజలకు జిల్లా కేంద్రానికి సులభంగా ప్రయాణించే సౌకర్యాన్ని కలిగించింది. నేడు ఆయన జన్మదిన సందర్భంగా సేవలను గుర్తు చేసుకుంటూ గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**శాయంపేటలో..**

శాయంపేట మండల కేంద్రంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీసీ జేఏసీ జిల్లా సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ హాజరై మాట్లాడుతూ నిత్యం పేదప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మధుసూదనాచారి పనిచేస్తూ భూపాలపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు సిరికొండ మధుసూదనాచారి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

**డిజిటల్ విప్లవంలో భాగంకండి!**

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915